క్లుప్తంగా

ఎస్‌డీఎఫ్ నిధులు కార్పొరేషన్‌కు కేటాయించాలి



సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం విడుదల చేసిన స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) నిధులను కార్పొరేషన్‌కు కేటాయించాలని బీజేపీ ఫ్లోర్‌లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వారు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రం అందజేశారు. స్రవంతిరెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పూర్తిగా కార్పొరేషన్ పరిధిలోనే ఉందని తెలిపారు. కావున ఆ నిధులను కార్పొరేషన్‌కు కేటాయించకుండా, పంచాయతీరాజ్ శాఖకు కేటాయించడం సరికాదన్నారు. కార్పొరేటర్లు న్యాలం రాజు, హేమలత శ్రీనివాస్, శంకర్, మధు, సుధీర్, విజయ్, సాయివర్ధన్, శ్రీధర్, సాయిరాం మధు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను నియంత్రించాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో డ్రగ్స్‌ను అరికట్టాలని విద్యార్థి యువజన సంఘం నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు నగరంలోని డీసీపీ కోటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. సంఘ నాయకులు మాట్లాడుతూ.. జిల్లాకు పక్క రాష్ట్రాల నుంచి డ్రగ్స్, గంజాయి, ఇతర మదాక ద్రవ్యాలు సరఫరా అవుతున్నాయన్నారు. పండుగల నేపథ్యంలో విపరీతంగా డ్రగ్స్ సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నందున రాత్రి వేళల్లో పికెటింగ్ పెంచాలని, జిల్లా సరిహద్దులలో తనిఖీలు విస్తృతంగా చేపట్టలని కోరారు. నాయకులు బండమీద నర్సయ్య, నిఖిల్, భాస్కర్, మనోజ్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: ఎడపల్లి మండలం ఠాణాకలాన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండ, ఇబ్బందులకు గురిచేస్తున్న హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం నగరంలోని డీఈవో దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. సదరు హెచ్‌ఎం చైన్ సిస్టం పేరుతోరూ. 2000 కడితేరూ. 50,000 సంపాదించవచ్చని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేశారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా చేసి నెల రోజులు గడవకముందే ఆయన మళ్లీ ఠాణాకలాన్‌లో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఆయనను వేరే పాఠశాలకు పంపించాలని లేదంటే, విద్యార్థులు పక్క గ్రామంలోని పాఠశాలకు సిద్ధంగా ఉన్నారన్నారు. బాలకృష్ణ,దుర్గాదాస్,మహేష్, శ్రీకాంత్ ఉన్నారు.

అధికారుల అక్రమాలపై ఫిర్యాదు



నిజామాబాద్‌నాగారం: జిల్లా వైద్యారోగ్యశాఖలోని అధికారులు వారి వాహనాలను హైరింగ్ వెహికిల్స్ లాగా బినామీల పేర్లపై పెట్టుకొని అక్రమంగా ప్రభుత్వ సొమ్ము కొల్లగొడుతున్నారని ఆమ్‌ఆద్మీపార్టీ అర్బన్ ఇన్‌చార్జి సమీర్ హైమాద్ ఆరోపించారు. ఈమేరకు బుధవారం ఆయన నగరంలోని డీఎంహెచ్‌వో రాజశ్రీకి ఫిర్యాదు చేశారు. తక్షణమే వీటిపై విచారణ జరిపి అధికారుల వాహనాలను తొలగించి, సామాన్యులకు అవకాశం ఇవ్వాలని కోరారు.

ఆగస్ట్ 9న సెలవుదినంగా ప్రకటించాలి



సుభాష్‌నగర్: ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న సెలవుదినంగా ప్రకటించాలని ఆదివాసి నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ కోరారు. ఈమేరకు బుధవారం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పరేడ్ మైదానంలో జరిగే వేడుకల్లో ఆదివాసి నాయకపోడ్‌ల తప్పెటగూళ్ల కళాప్రదర్శనకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు అంజయ్య, మల్లేష్, గంగాధర్ పాల్గొన్నారు.

పాఠశాలలో దంత వైద్యశిబిరం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ (జెమ్స్) సహకారంతో డాక్టర్ శ్రీనునాయక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్, సెక్రటరీ గౌరీ శంకర్, రంజిత్ సింగ్, శంకర్ పాల్గొన్నారు.

హోదా మారినా.. తీరని సమస్యలు

- అధ్వానంగా ఆర్టీసీ కాలనీ
- 2019లో మాక్లూర్ మండలం నుంచి నగర కార్పొరేషన్‌లో విలీనం
- కాలనీ అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యం



బురదమయంగా మారిన కాలనీలోని రహదారులు



మట్టిరోడ్డుపై నిలిచిన వర్షపునీరు



డ్రెయినేజీల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

మాక్లూర్ : మండలంలోని మాణిక్‌బండార్ శివారులోగల ఆర్టీసీ కాలనీలో అంతర్గత రహదారులు, డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారాయి. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్‌లో విలీనమైనా..

ఆర్టీసీ కాలనీ 2019లో నిజామాబాద్ నగర మున్సిపల్‌లో విలీనం అయింది. దీంతో ప్రత్యేక నిధులతో కాలనీ అభివృద్ధి చెందుతుందని భావించిన కాలనీ ప్రజలకు నిరాశే మిగిలింది. కాలనీలోని అంతర్గత రహదారులు, డ్రెయినేజీలు కంపుకొడుతూ మురికి వాడను తలపిస్తున్నాయి. అయినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. కాలనీలోని రోడ్‌నంబర్ 4, 3, 5,7,1 లలో మురుగుకాలువలు పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. మురుగునీరు రోడ్డుపై పారుతుంది. కాలనీలోని మట్టిరోడ్లు వర్షాలు కురిసినపుడు బురదమయంగా మారుతున్నాయి. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..



కాలనీలో నెలకొన్న సమస్యల విషయమై స్థానిక కార్పొరేటర్ దృష్టికి పలుసార్లు తీసుకెళ్లినా ఫలితం లేదు. డ్రెయినేజీల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో నీటిపారకం నిలిచిపోతుంది. దీంతో మురుగునీరు రహదారులపై పారుతుంది. రహదారులు అధ్వానంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

–రాజేందర్, ఆర్టీసీ కాలనీ అధ్యక్షుడు

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి: రుణమాఫీ విషయంలో రైతులు అధైర్య పడవద్దని, అర్హులైన వారందరికీ రుణమాఫీ అందజేస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని మేఘ్యానాయక్‌తండా, నల్లవెల్లి, గౌరారం గ్రామాల్లో బుధవారం పర్యటించారు. నల్లవెల్లి సొసైటీలో రుణమాఫీ జరుగుతున్న తీరుపై అధికారులు, రైతులతో చర్చించారు. మరో వారం రోజుల్లో రూ.రెండు లక్షల రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ అందని రైతుల వివరాలను బ్యాంకు సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రభుత్వానికి అందజేయాలన్నారు. నల్లవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల ఖాళీలను తొందర్లోనే భర్తీ చేసేందుకు కృషి చేస్తామన్నారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పీసీసీ ప్రతినిధి శేఖర్ గౌడ్, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్‌లు శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఏఈవో శ్రీహరి, నాయకులు సంతోష్‌రెడ్డి, ఇమ్మడి గోపి, వెంకట్ రెడ్డి, సుధాకర్, కర్పం మోహన్, దన్ల రాజు తదితరులు ఉన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత



ధర్మారం(బి) గ్రామంలో పర్యటిస్తున్న అధికారులు



న్యాల్‌కల్ గ్రామంలో..

సాక్షి నెట్‌వర్క్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా పరిషత్ సీఈవో ఉష అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం మూడోరోజు 'స్వచ్ఛదనం –పచ్చదనం' కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామాన్ని జెడ్పీ సీఈవో సందర్శించారు. ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం సీఈవో పల్లె దవాఖానా ఆవరణలో మొక్క నాటారు. సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ రవీందర్‌రావు మొక్కలను నాటారు. మోపాల్ మండలంలోని న్యాల్‌కల్‌లో మండల ప్రత్యేకాధికారి సురేష్‌కుమార్ పర్యటించారు. ఎంపీడీవో రాములు కంజర్ గ్రామంలో పర్యటించి మురుగుకాల్వలను శుభ్రం చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్‌లో మండల ప్రత్యేక అధికారి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ తిరుమల ప్రసాద్ గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





రావుట్లలో మొక్కలు నాటుతున్న అధికారులు.. పడకల్‌లో మాట్లాడుతున్న తిరుమల ప్రసాద్

ముర్రుపాలు అమృతంతో సమానం



డిచ్‌పల్లి: ముర్రుపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి అన్నారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బుజ్జి మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పని చేస్తాయని వ్యాధినిరోధక శక్తిని కలిగి ఉంటాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఎంఎల్‌హెచ్‌పీ రేణుక, ఏఎన్‌ఎంలు భాను, సుమలత, స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని కంజర్ గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు పాల్గొని, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అలాగే మోపాల్‌లో సూపర్‌వైజర్ జకీరా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఏఎన్‌ఎం వనజ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి



ధర్పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని సీపీఎంఎల్ మాస్‌లైన్ నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. దామోదర్, రవి, శీను, శంకర్, అనిల్, ఆశన్న, గంగాధర్ ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

ఖలీల్‌వాడి: నగరంలోని ముబారక్‌నగర్ విజయ్ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ట్రాఫిక్ సీఐ వెంకటనారయణ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. మైనర్లు వాహనాలను నడపొద్దన్నారు. ట్రాఫిక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

జాతీయ ఓబీసీ మహాసభలో జిల్లా నాయకులు

నిజామాబాద్‌నాగారం: పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జరుగుతున్న జాతీయ ఓబీసీ మహాసభలకు జిల్లా నాయకులు బుధవారం హాజరయ్యారు. జిల్లా ప్రతినిధులు నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, రవిందర్, మాడవేడి వినోద్, కొయ్యాడ శంకర్, శ్రీలత, రవి, బసవరాజు, విజయ్, పవార్, మహేష్, దామోదర్, సతీష్, నిరంజన్, విశాల్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ధర్పల్లి: ధర్పల్లి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఇంజనీర్(డీఈ)గా హైమద్ హుస్సేన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సిరికొండ పీఆర్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న హైమద్ హుస్సేన్ పదోన్నతిపై డీఈగా ధర్పల్లికి వచ్చాడు. కార్యాలయ సిబ్బంది, మండల నాయకులు ఆయన సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతులకు పంటరుణాల అందజేత

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ సొసైటీ పరిధిలోని 46మంది నూతన రైతులకు బుధవారం నగరశివారులోని బోర్గాం(పి)లోగల డీసీసీబీ వినాయక్‌నగర్ శాఖలో స్వల్పకాలిక పంట రుణాలను (రూ.24.50లక్షలు) సొసైటీ చైర్మన్ గ్యానాజి గంగారెడ్డి అందజేశారు. గంగారెడ్డి మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలోని అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేస్తున్నామన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ తిరుపతి, సీఈఓ సాయిచంద్, డైరెక్టర్లు ఉమాపతిరావు, రాజశేఖర్‌రెడ్డి, గంగారాం, నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు బుధవారం టై, బెల్టులను ఎంఈవో శ్రీనివాస్ పంపిణీ చేశారు. దాత పాఠశాల పూర్వ విద్యార్థి, కమ్మర్‌పల్లి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వేముల నాగభూషణం, టీచర్లు ఉన్నారు.

ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌నాగారం: శ్రీనగర్‌కాలనీలోని ప్రుడెన్స్ ఆస్పత్రి వ్యర్థాలను కాలనీ ఆవరణలో పడివేయడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయని కాలనీవాసి ఎంవీ నాగేశ్వరరావు ఆరోపించారు. వెంటనే ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని ఆయన బుధవారం పర్యావరణశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపక్కనే కొత్తగా నిర్మించే ఆస్పత్రి సైతం నిబంధనలు పాటించేలా చూడాలన్నారు.

బోధన్ ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

సిరికొండ: జిల్లా కేంద్రంలోని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని బుధవారం సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు కలిసి, సన్మానించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నాయకులు బాల్‌రాజ్‌నాయక్, లింగారెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్‌కు సన్మానం

డీసీఎంఎస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన తారాచంద్‌ను నగరంలో బుధవారం సిరికొండ మండల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. నాయకులు బండారి నరేష్, చందర్‌నాయక్ ఉన్నారు.

నేవీ ఉద్యోగికి..

సిరికొండలోని సత్యశోధక్ పాఠశాల పూర్వ విద్యార్థి మిద్దెల నితిన్ ఇటీవల భారత రక్షణ నౌకదళం(నేవీ)లో ఉద్యోగం సాధించారు. దీంతో బుధవారం నితిన్‌ను పాఠశాలలోఉపాధ్యాయులు సన్మానించారు.

జీపీ కార్యదర్శికి..

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆయన బదిలీపై ఇటీవల ఇక్కడికి వచ్చారు. అక్బర్‌ఖాన్, గ్రామస్తులు తదిరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు నగరంలో విద్యుత్ అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు పలు ప్రాంతాల్లో కరెంట్ కోత ఉండనున్నట్లు టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. లలితామహల్, శివాజీ చౌక్, రాయల్ ఎన్‌ఫీల్డ్ ఓల్డ్, విజయలక్ష్మి టాకీస్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. అలాగే దుబ్బ ఏరియా, పవన్ నగర్, అంబేద్కర్ నగర్, సంజీవయ్య కాలనీ, ఆదర్శ్ నగర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): రైతులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని, విద్యుత్‌పరంగా ఏమైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు తమ సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నా రని విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్, డిచ్‌పల్లి) ఉత్తమ్ జాడే అన్నారు. మండలంలోని న్యాల్‌కల్ గ్రామ శివారులో బుధవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో రైతు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ మోటార్లకు 3 కేవీఏఆర్ రేటింగ్ గల కెపాసిటర్లను బిగించుకోవాలని సూచించారు. దీని వల్ల మోటార్లు చెడిపోకుండా, ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం రైతులకు 3 కేవీఏఆర్ కెపాసిటర్లను అందజేశారు. మోపాల్ ఏఈ బాబా శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్లు జగన్ మోహన్‌చారి, లైన్‌మెన్ ఫకీరా, చందర్, శ్రీనివాస్, రవి, శివ, రైతులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..



నగరంలో రహదారిపై నిలిచిన పశువులు

రోడ్లపై పశువులు.. వాహనదారుల తిప్పలు

నగరంలోకి ఆవులను, గేదెలను కొందరు పశువుల పెంపకందారులు ఇష్టారీతిన వదిలేస్తున్నారు. దీంతో పశువులు ప్రధాన రోడ్లపై సంచరించడంతోపాటు సేదతీరుతున్నాయి. వాహనదారులకు అడ్డుగా రావడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వాటిని నియంత్రించాలని, లేకపోతే వాటి యజమానులకు నోటీసులు ఇవ్వాలని ప్రయాణికులు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

చేనేత కార్మికులకు అండగా ఉంటా

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



చేనేత మహిళా కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: చేనేత కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హామీనిచ్చారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు చేనేత కార్మికులను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమసమయంలో విదేశీ వస్త్రాలు, వస్తువులు బహిష్కరణకు పిలుపునిచ్చిన నేపథ్యంలో స్వదేశీ వస్త్రాల తయారీలో చేనేత కార్మికుల పాత్ర కీలకమైందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2015, ఆగస్ట్ 7న చెన్నయ్‌లో ప్రధాని మోదీ జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో పని కల్పిస్తామని కార్మికులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా చేనేతలకు చేతినిండా పని కల్పించాలని విజ్ఞప్తిచేశారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి కోడూరు నాగరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, నాయకులు మేక విజయ, నాగోళ్ల లక్ష్మీనారాయణ, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, మాస్టర్ శంకర్, రచ్చ సుదర్శన్, ఇప్పకాయల కిషోర్, సత్యపాల్, గిరిబాబు, కృష్ణ పాల్గొన్నారు.

రేపు నగరంలో ఆవుపాల పంపిణీ



న్యాల్‌కల్‌లో మాట్లాడుతున్న ఇందూరు గోసేవా సమితి సభ్యులు

నిజామాబాద్‌అర్బన్: నగరంతోపాటు, పరిసర గ్రామాల్లో శుక్రవారం నాగుల పంచమి సందర్భంగా ఆవుపాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఇందూరు గోసేవ సమితి ప్రతినిధులు తెలిపారు. న్యాల్‌కల్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో సమితి సభ్యుడు రమేష్ మాట్లాడారు. రేపు ఉదయం 6 గంటల నుంచి 186 కేంద్రాల ద్వారా ఆవుపాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభ్యులు వీరుమల్లు రమేష్, కోట యాదగిరి, తోడుపునూరు సతీష్, సి.హెచ్.రవీందర్, దీకొండ దేవేందర్ తదితరులున్నారు.

గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో..

నగరంలో సుమారు 70 కేంద్రాలను ఏర్పాటుచేసి, ఆవుపాలు పంపిణీ చేయనున్నట్లు గోకుల్ గోసేవా సమితి సభ్యులు తెలిపారు. పెద్దరామ్‌మందిర్‌లోని గోశాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రేపు ఉదయం 6గంటల నుంచి పంపిణీ ప్రారంభిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకొని పండుగను జరుపుకోవాలన్నారు. సమితి ప్రతినిధులు రాంమోహన్, మామిడి రమేష్, అల్లాడి రాజు, అర్సపల్లి శేఖర్, రాజశేఖర్, కొటిక శంకర్, మూడశ్రీను తదితరులున్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,300	వెండి (కిలో)	84,500
22 క్యారెట్స్	66,692		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	80	100	గోబిగడ్డ	30	50
కాకరకాయ	35	50	గోబిపువ్వు	35	50
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	60	80	కరివేపాకు	50	70
మెంతికూర	60	80	చామగడ్డ	50	70
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బడ్డీ (తెలుగు) - 1.35, 7.30 అరోన్ (హిందీ)- 4.30, 10.20
స్క్రీన్-2	కల్కి 2898 2డీ (తెలుగు) - 10.25, 1.30, 10.30 రాయన్ (తెలుగు) - 4.50, 7.40
స్క్రీన్-3	రాయన్ (తెలుగు) - 1.20, 10.45 కల్కి-2898 ఏడీ - 4.10, 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00, 4.45, 10.30, - కల్కి 2898 ఏడీ (3డీ తెలుగు) - 1.00, శివంభజే (తెలుగు) - 7.45
స్క్రీన్-2	శివంభజే (తెలుగు)- 10.50, 4.35, 10.20, బడ్డీ (తెలుగు)- 1.35, 7.20
స్క్రీన్-3	అరోన్ (హిందీ) - 10.20, 7.00, 10.10, విరాజి (తెలుగు) - 1.30, అలనాటి చంద్రుడు (తెలుగు) - 3.50
స్క్రీన్ -4	లారీ (తెలుగు)-10.05, రాయన్ (తెలుగు) - 1.50, తిరగబడరసామీ (తెలుగు) - 5.00, ఉషాపరిణయం (తెలుగు) - 7.35, యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) - 10.40
దేవి	రాయన్ (తెలుగు)
నటరాజ్	తిరగబడిరసామీ (తెలుగు)
విజయ్	కల్కి-2898 ఏడీ(తెలుగు)